క్లుప్తంగా

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

గట్టు: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి రాజీవ్‌రెడ్డి బోయల గూడెంలో పర్యటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి ఆరా తీశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమయ్యారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. పార్టీ బలోపేతానికి గ్రామస్తులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. అంతకు ముందు లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు రవినాయుడు, శేఖర్‌గౌడ్, రవి, భీమేష్, రఘు, రాఘవేంద్రరెడ్డి, మనోహర్, వెంకటేష్, నాగప్ప, రామాంజీ, రాము, వీరేష్, రామకృష్ణ, రాహుల్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం అందజేత



మానవపాడు: మండలంలోని ఏ.బుర్దిపాడు ప్రాథమిక పాఠశాలలో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ, అమర్నాథ్ రెడ్డి విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాగా చదివి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మొత్తం 75 మంది విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీ

అలంపూర్ రూరల్: పట్టణంలో రెండు రోజుల నుంచి మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కారణంగా నీరు వృథాగా పోతోంది. కోర్టు సమీపంలో ఉన్న పైప్‌లైన్ నుంచి నీరు లీకేజీ అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అధికారులు స్పందించి పైప్‌లైన్‌కు మరమ్మతు చేసి తాగునీటికి సరఫరా చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై మిషన్‌భగీరథ ఏఈ రాజశేఖర్ వివరణ కోరగా మంగళవారం నాటికి మరమ్మతు చేసి రాత్రి వరకు తాగునీటిని పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

డ్రైవర్ల కమిటీ ఎన్నిక



అలంపూర్ రూరల్: పట్టణంలోని ఆటో, జీపు డ్రైవర్ల నూతన కమిటీని సోమవారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నర్సింహ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ప్రైవేట్ వాహనాల డ్రైవర్ల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా నరసింహ, కార్యదర్శిగా ఎండీ బాషా, కోశాధికారిగా సయ్యద్ మర్దన్, కమిటీ సభ్యులుగా సుంకన్న, వెంకటస్వామి, మన్సూర్, నజీర్, నాయుడు, శివ, కృష్ణ, శాలి భాషా, రవి తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ వాహనాలను నిలిపేందుకు స్థలం లేక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా

మానవపాడు: ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సిద్ధం చేయాలని డిప్యూటీ తహసీల్దార్ ధరణి షా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సవరించాలని మరణించిన వారి పేర్లను తొలగించాలన్నారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు సవరణలకు సంబంధించిన నిర్ణీత ఫారాలను సంబంధిత వారి నుంచి సేకరించి నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు, అధికారులు పాల్గొన్నారు.

అక్షరాస్యత పోటీల్లో ఆరో స్థానం

గద్వాల అర్బన్: హైదరాబాద్‌లో సోమవారం రాష్ట్రస్థాయి ఫైనాన్సియల్ లిటరసీ క్విజ్ పోటీలు నిర్వహించారు. 33 జిల్లాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఆర్‌బీఐ అధికారులు విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహీరుద్దీన్, ఉపాధ్యాయులు అభినందించారు.

కంప చెట్లు తొలగింపు

రాజోలి: మండలకేంద్రంలోని తుంగభద్ర నది మధ్యలో గల రామలింగేశ్వర ఆలయం పరిసరాల్లో సోమవారం రాష్ట్రీయ స్వయం సేవకులు కంప చెట్లను తొలగించారు. చెత్త చెదారాన్ని తొలగించి శుభ్రం చకుభ్రం చేశారు. అనంతరం ఆలయంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.



గద్వాలలో మాట్లాడుతున్న కార్తీక్



అలంపూర్‌లో..



రాజోలిలో..

కొనసాగుతున్న సమ్మె

గద్వాల అర్బన్: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి కార్తీక్, పంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు బీచుపల్లి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి ఐదో రోజుకు చేరింది. కార్మికులకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులకు పర్మినెంట్ చేయాలని, జీఓ నం.60ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, ప్రమాదాల్లో మరణించి కార్మికుల కుటుంబాలకు రూ. 10లక్షలు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోవిందు, రాఘవేంద్ర, ప్రభుదాసు, నందన్న, రాములు, గోపాల్, కురుమన్న, యశోద, మంగమ్మ తదితరులు ఉన్నారు.

ధరూరు: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం గేటు ఎదుట పంచాయతీ కార్మికులు సోమవారం సమ్మె కొనసాగించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జెమ్మిచేడు కార్తిక్, మండల పంచాయతీ కార్మికులు బీచుపల్లి, చంద్రాములు, హనుమంతు, దేవరాజు, దేవసాయం, రవికుమార్, కాలప్ప, నాగరాజు, నరేష్, సతీష్ పాల్గొన్నారు.

గట్టు: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పంచాయతీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 5వ రోజు సమ్మెను కొనసాగించారు.

శాంతినగర్: వడ్డేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పీడీఎస్‌యూ, ఐఎఫ్‌టీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రవి, రాముడు, మద్దిలేటి, ఆంజనేయులు, సోమన్న, జమ్మిచేడ్ కార్తీక్, ఆర్‌వీ శేషు ఉన్నారు.



గట్టులో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

అయిజ: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మల్దకల్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికుల సమ్మెలో నాయకుడు కిష్టన్న మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రమాదబీమా కల్పించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. పంచాయతీ కార్మికుల సమ్మెకు డీవైఎఫ్‌వై జిల్లా అధ్యక్షుడు బంగారు రఫీ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నర్సింహ, సీహెచ్ మద్దిలేటి, లాలన్న, చిన్న నరసింహ, అఖిల్, మద్దిలేటి, దాదను, దేవరాజు, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

రాజోలి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెలో డిమాండ్లను నెరవేర్చాలని కార్మికులు నినదించారు. కార్యక్రమంలో మద్దిలేటి, మారెప్ప, మాబు, తిరుమల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం ఐదో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ కార్తిక్, కార్మికులు, తదితరులు ఉన్నారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యం



భూమి పూజలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల న్యూటౌన్: ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం దౌదర్‌పల్లి శివారులో రూ.28.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. త్వరలోనే రూ.500కోట్ల వ్యయంతో మెడికల్ కాలేజీ భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. రెండేళ్ల కిందట గద్వాలకు నర్సింగ్ కళాశాల మంజూరైందని నూతన భవన నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. 300 పడకల ఆస్పత్రి భవనం నిర్మాణ పనులు రెండు నెలల్లో పూర్తవుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో చిన్నపాటి వైద్యానికి కూడా కర్నూల్, హైదరాబాద్, రాయచూర్ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని ప్రస్తుతం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, డీసీసీబీ డైరెక్టర్ సుభాన్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సరోజమ్మ, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రామన్ గౌడ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ రాజశేఖర్, కౌన్సిలర్లు దౌలు, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ, గోవిందు, సతీష్, సాయి శ్యామ్‌రెడ్డి, ధర్మనాయుడు, కమ్మరి రాము, రిజ్వాన్, నాగుల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సోషల్ ఆడిట్

అయిజ: ఈజీఎస్ పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఎస్‌ఆర్‌పీ స్వామి ఆధ్వర్యంలో డీఆర్‌పీలు, వీఎస్‌ఏలు వివిధ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. మొదటి విడుతలో మండలంలోని కిష్టాపురం, ఉత్తనూరు, ఈడుగోనిపల్లి, ఎక్లాస్‌పురం, వేణిసోంపురం నౌవరోజ్ క్యాంపులో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈజీఎస్ ఏపీఓ శరత్ బాబు మాట్లాడారు. 2021 ఆగస్టు 1 నుంచి 2023 మార్చి 31 వరకు నిర్వహించిన రూ. 7 కోట్లకు సంబంధించి చేపట్టిన ఈజీఎస్ పనులపై ఆడిట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 17న ఎంపీడీఓ కార్యాలయంలో సభ నిర్వహిస్తున్నట్లు ఈజీఎస్ ఏపీఓ తెలిపారు. ఎంపీడీఓ సాయిప్రకాష్, ఏపీఓ శరత్, ఈసీ అశోక్ టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.



ఉత్తనూరులో గ్రామసభలో పాల్గొన్న అధికారుల

బోనాలతో ఆకట్టుకున్న విద్యార్థులు

గద్వాలఅర్బన్ : జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి ట్రెడిషనల్ హైస్కూల్‌లో సోమవారం బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్ర ధారణ చేసి బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా కొత్తబస్టాండు సమీపంలోని సుంకులమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రవిప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనమన్నారు. పండగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమబిందు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయాలి

గట్టు: చేనేత ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేయాలని చేనేత కార్మికులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పర్సన్ ఇన్‌చార్జ్ దోమ వీరన్న అధ్యక్షతన చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. చేనేత కార్మికుల సమస్యలపై చర్చించారు. చేనేత ఉత్పత్తులను టిస్కో ద్వారా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందని, అయితే ఆరు మాసాలుగా ఎలాంటి కొనుగోలు చేయడం లేదని చేనేత కార్మికులు తెలిపారు. మండల కేంద్రంలో చేనేత కార్మికుల కోసం నిర్మించిన వర్క్‌షెడ్ ప్రస్తుతం కూలడానికి సిద్ధంగా ఉందని, దీన్ని ప్రభుత్వం పునర్నిర్మించాలని, చేనేత భవనం ప్రహరీ నిర్మాణం కోసం నిధులను కేటాయించాలని తీర్మానం చేశారు. తీర్మానం కాపీని చేనేత ఏడీకి అందజేస్తామని పేర్కొన్నారు. లక్ష్మీనారాయణ, కార్యదర్శి చంద్రశేఖర్, చేనేత కార్మికులు నాగరాజు, అయ్యప్ప, శంకరప్ప, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

బాలలను పనులకు పంపించొద్దు

గద్వాల అర్బన్: బాలలను పనులకు పంపించొద్దని సీడబ్ల్యూసీ సభ్యులు చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. సోమవారం మల్దకల్ మండలంలో సీడ్‌పత్తి పొలాల్లో ఇద్దరు బాలకార్మికులు పనులు చేస్తుండగా వారిని ఆపరేషన్ ముస్కాన్ బృందం గుర్తించి పట్టుకున్నారు. వారికి జిల్లా కేంద్రంలోని బాలరక్షక్ భవన్‌లో పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్యం ఎంతో విలువైందని, పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే డయల్ -100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

వేతనాలు మంజూరు చేయాలి

జోగుళాంబ శక్తిపీఠం: అర్చకులకు వేతనాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపల్లె దేవదాసు డిమాండ్ చేశారు. సోమవారం అలంపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం అర్చకులతో హోమాలు యజ్ఞయాగాదులు చేయించుకునే సీఎం కేసీఆర్ సక్రమంగా వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. నాలుగు నెలలుగా వేతనాలు లేక ఆలయాల్లో పని చేస్తున్న అర్చకులకు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అర్చకులు అవస్థలు పడుతుంటే అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్‌నని ఎద్దేవా చేశారు.

స్థలం కేటాయించాలని వినతి

అయిజ: యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని యాదవ సంఘం నాయకులు విన్నవించారు. సోమవారం అలంపూర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బడేసాబ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు తహసీల్దార్ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గోపాల్, శీను, చిన్న సోమన్న, కృష్ణ, సాంగలయ్య, వెంకటేష మద్దిలేటి, దొడ్డెన్న, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన తనగల నాయకులు

శాంతినగర్: వడ్డేపల్లి మండలం తనగల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వేణురెడ్డి, మహమ్మద్ ఖాసీం, గోవర్ధన్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, సలీంబాషా, మహమ్మద్ రహీం, మహమ్మద్ బాబు బాషా ఉన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం



అలంపూర్: ప్రభుత్వం పేదలకు అండగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహం అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహం ఇమ్మానియేల్ అందజేశారు. అయిజ మండలం చిన్నతాండ్రపాడు గ్రామానికి చెందిన ఇమ్మానియేల్ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 1.25 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. వీరితోపాటు గోకారి తదితరులు ఉన్నారు.

టీబీ వ్యాధిపై సర్వే

రాజోలి: మండలంలోని తూర్పు గార్లపాడులో సోమవారం టీబీ వ్యాధిపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర టీబీ వ్యాధి సూపర్‌వైజర్ జయప్రకాశ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించామన్నారు. అనంతరం వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

రేపు గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

ఎర్రవల్లిచౌరస్తా: అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో బుధవారం గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం ఇటిక్యాల మండల అధ్యక్షుడు మన్యంగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలోని గౌడ సంఘం నాయకులు, కులస్తులు అధిక సంఖ్యలో హాజరై ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మత ప్రచారం సరికాదు

మానవపాడు: మండల కేంద్రంలో క్రైస్తవ మత ప్రచారం చేయడం సరికాదని స్థానికులు తెలిపారు. సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని పంచలింగాల గ్రామం నుంచి ఆదివారం రాత్రి మండలకేంద్రంలో మహిళలు, యువతలు చిన్నారులతో క్రైస్తవ మత ప్రచారం నిర్వహించారు. అనుమతులు తీసుకొని ప్రచారం చేయాలని స్థానికులు వారికి సూచించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ధరణిషాకు వినతిపత్రం అందించారు.

చదువుతోనే బంగారు భవిష్యత్



బహుమతులు అందుకున్న విద్యార్థులు

మల్దకల్: చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని ఇన్‌చార్జ్ ఎంఈఓ కొండారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాత శేషంపల్లి గ్రామానికి చెందిన నర్సింహుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై పదో తరగతి పరీక్షలలో మండల టాపర్లకు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. చదువుతోనే సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం మండల టాపర్‌గా నిలిచిన ఎల్కూరు విద్యార్థి కేశవరెడ్డికి దాత నర్సింహులు రూ.10వేల నగదును అందజేశారు. రెండో బహుమతి అమరవాయి విద్యార్థులు నందిని, జయశాలినిలకు రూ.5వేలు, మూడో బహుమతి బిజ్వారం విద్యార్థి ఉరుకుందుకు రూ.4వేలు, రమేష్‌రాజు నాలుగో బహుమతి రూ.3 వేలు, అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాకోబు, హెచ్‌ఎం ఇమ్మానియేల్, జానకమ్మ, స్వామి, తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎస్‌ఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హరినామస్మరణతో మానసిక ప్రశాంతత



హాజరైన భక్తులు

ధరూరు: హరినామస్మరణతో మానసిక ప్రశాంతత కలుగుతుందని వీహెచ్‌పీ నాయకుడు ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని కోతులగిద్దలో భాగవత సప్తాహం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భాగవత సప్తాహం కొనసాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు విశ్వహిందూ పరిషత్ సభ్యుడు మునగాల సత్యప్రకాష్, రామాపురం ఈశ్వరయ్య, సంజీవ్ కుమార్, సత్యన్న, నర్సిహులు, సత్యన్న, రంగన్న, రాములు, అంజి తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

గట్టు: సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారి హనుమంతు రెడ్డి తెలిపారు. సోమవారం పెంచికలపాడు, ఆరగిద్ద గ్రామాల శివారుల్లో రైతులు సాగు చేసిన సీడ్ పత్తి పంటలను ఆయన పరిశీలించారు. సీడ్ పత్తిలో ఎర్ర తెగుళ్లతో పాటు రసం పీల్చే పచ్చదోమ, తామర పురుగుల ఉధృతి ఉన్నట్లు గుర్తించారు. ఎర్ర తెగులు నివారణకు 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. పచ్చిదోమ, తామర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆయన వెంట ఏఈఓ తిరుమలేష్, అలివేలు, రైతులు పాల్గొన్నారు.



ఆరగిద్దలో సీడ్ పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఓ

సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న

అయిజ: కలిసకట్టుగా సమస్యలు పరిష్కరించుకుందామని మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న అన్నారు. సోమవారం 19వ వార్డులో కౌన్సిలర్ షేక్షావలి ఆచారితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలను చైర్మన్‌కు విన్నవించారు. వర్షంనీరు రోడ్డుపై నిలుస్తుందని, అధిక వర్షాలు కురిస్తే ఇళ్లలోకి మురుగు ప్రవేశిస్తుందని వార్డు ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. చైర్మన్ స్పందిస్తూ నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థుల సామర్థ్యాలనుగుణంగా బోధన

ధరూరు: విద్యార్థుల సామర్థ్యాలనుగుణంగా బోధించాలని నోడల్ ఆఫీసర్ నరేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై పాఠశాల స్థాయిలో చేపట్టవలసిన తొలి మెట్టు ఆధారిత బోధన, పఠనోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలు, ఒకటి నుంచి 5వ తరగతి వరకు బేస్‌లైన్ టెస్ట్ తయారీ గురించి చర్చించారు. అలాగే మండల విద్యాధికారి సురేష్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం చేపట్టవలసిన అంశాలను వివరించారు. బోధనకు సంబంధించి ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర, రవిప్రకాష్, సీతంనాయుడు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నోడల్ అధికారి నరేష్

పీడీఎస్‌యూ నాయకుల నిరసన



విద్యార్థిని తల్లిదండ్రులతో కలిసి నిరసన తెలుపుతున్న నాయకులు

గద్వాల అర్బన్: విద్యార్థి సంధ్యారాణి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఎంజేపీటీబీ సీడబ్ల్యూఆర్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న సంధ్యారాణి పాఠశాలలో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మృతిచెందిందని ఆరోపించారు. కళాశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

ఉండవెల్లి: ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎం(ఐ) ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వీరభద్రప్పకు వినతి పత్రం అందజేశారు. గృహలక్ష్మి పథకం కింద అర్హులందరికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఈదన్న, వెంకటేశ్వర్లు, మద్దిలేటి, గద్దం వెంకట్రాముడు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.




తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సంకల్ప యాత్ర పోస్టర్ల విడుదల

కేటీదొడ్డి: పాత పెన్షన్ విధానం సాధించేందుకు రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి ప్రారంభించే యాత్రను విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్ మండల నాయకులు పాగుంటన్న, శ్రీనివాస్‌గౌడులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాతపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి వారు పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు సాతర్ల రఘు, కేటీదొడ్డి మండల అధ్యక్షుడు రాఘవ, వెంకటేశ్వర్‌గౌడ్, పాండు నాయక్, తదితరులు ఉన్నారు.

ధరూరు: ఈ నెల 16న అలంపూర్ నుంచి పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర ప్రారంభమవుతుందని టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాల్ పోస్టర్‌తో పాటు కరపత్రాలను విడుదల చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16న ఉదయం 11 గంటలకు గద్వాల జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ చౌక్‌లో నిర్వహించే సమావేశానికి సీపీఎస్, ఓపీఎస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, గద్వాల మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, ప్రతాప్, ఏకాంత్, సురేందర్, దామ రాఘవేందర్, ప్రదీప్, చక్రవర్తి, సుజాత, సునీత, విద్యావతి, తదితరులు పాల్గొన్నారు.



ధరూరులో పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు